

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,13 మే 2025

8 పేజీలు


## 9నెలల్లో 332 మందికి

# రూ.3 కోట్లు సిఎం సహాయనిధి

- అందించిన మంత్రి కొలుసు పార్థసారధి
- మెరుగైన వైద్యం కోసం రూ.53 లక్షల ఎల్‌వోసి మంజూరు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథితెలిపారు.నూజివీడు నియోజక వర్గంలో కేవలం 9 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 332 మందికి గాను 2,46,69,602 ,కోట్లు అందించినట్లు సోమవారం విడు దుల చేసిన ప్రకటనలో వెల్లడించారు.304మందికి 1,94,22, 029,కోట్లు,28మందికిగానుఎల్,ఓ,సి, రూ,52,47, 573,లక్షలు అందించామని తెలిపారు, ఆనారోగ్యంతో బాధపడుతున్నావారి కుటుంబాలకు చికిత్స కోసం ఆర్థికసహాయంకోసం కుటుంబసభ్యులు మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్,ఓ,సి,లు,రూ,52,46,68,602 లక్షల రూపాయల ఎల్‌వోసి మంజూరుపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,2 కోట్లు చెక్కులు బాధితులకు అందించమన్నారు, ఈ సందర్భంగా ఎల్‌ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,ముఖ్యమంత్రి సహాయ నిధినుండి చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు

- తరువాయి 2లో..





## పనిచేసే ప్రభుత్వాన్ని

# ఆశీర్వదించండి : మంత్రి 'నిమ్మల'

- రూ.1కోటి 45 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** ప్రజల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని,నాయకత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మన రైతుమన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలం పెనుమర్రు గ్రామంలో రూ.1కోటి 45 లక్షలతో కాలువల వెంబడి సిమెంట్ కాంక్రీట్ గోడ నిర్మాణం, కాలువ త్రవ్వకంపనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రిరామానాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు.గ్రామాల్లో జరుగుతున్న కొట్లాది రూపాయల అభివృద్ధి పనులు, రైతులకు మేలు చేసే పనులు పట్ల గ్రామస్తులతో పాటు రైతాంగం హర్షంవ్యక్తంచేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

- తరువాయి 2లో..

## ఉన్నతి రుణాల మంజూరు,రికవరీలో

# ప.గో.జిల్లా ప్రథమం

- కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** 2024 -25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఉన్నతి రుణాలు మంజూరు రూ.7.75 కోట్లు లక్ష్యం కాగా,రూ.8.32 కోట్లు రుణాలను మంజూరు చేయడమే కాకుండా రుణాల రికవరీ99.91శాతంసాధించినందుకురాష్ట్రంలోనే పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.లక్ష్యానికి మించి రుణాల మంజూరు, రికవరీ బాగా చేయించడానికి కృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్-ఎస్ వేణుగోపాల్ ను అభినందిస్తూ, ఉన్నతి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ టి.మురళీకృష్ణ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం పీజిఆర్‌ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారుల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడెలా విరివిగా రుణాలను అందజేసి వారిఅభ్యున్నతికికృషిచేయాలనిఈ సందర్భంగా తెలిపారు.ఉన్నతి రుణాలమంజూరులో జిల్లాఅవార్డును సాధించడానికి తోడ్పాటును అందించిన ఎపిఎంలు, సీసీలు, వివోఏలు, ప్రాజెక్ట్ సిబ్బంది అందర్నీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

## గృహా నిర్మాణాల ప్రగతిలో

# జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలి

- అధికారులు మనస్సు పెట్టి పనిచేయాలి
- గృహప్రవేశాలు చేయించేందుకు సిద్ధంగా ఉండాలి



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి జిల్లాలో గృహానిర్మాణాల అధికారులు, పురపాలక సంఘం కమీషనర్లు,యంపిడివోలు, ఇంజనీరింగుఅసిస్టెంట్లుతో ఇళ్లనిర్మాణాలు ప్రగతిపై జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో పురపాలక సంఘాలు, మండలాలు వారీగా ఇండ్లనిర్మాణ ప్రగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఇచ్చిన టార్గెట్స్ పూర్తి చేయకపోవడంతో జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు.డబ్బులు బ్యాంకులో జమఅయిన లబ్ధిదారులు అందరికీ తెలియజేశారా? తెలియజేస్తే నిర్మాణంలో లోటుఎందుకుఉందని జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. రూపు లెవెల్ నుండి కంప్లీట్ చేయడానికి 14రోజులు సమయం పడుతుందని నెల దాటినా పూర్తి అవ్వకపోవడంతో సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు

- తరువాయి 2లో..

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన

# ఉప సభాపతి 'రఘురామ'



**కాళ్ళ,మేజర్‌న్యూస్:** పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన చెల్లుబోయిన శ్రీనివాస్ అనారోగ్య సమస్యలతోహాస్పటల్లో అడ్మిట్ అవ్వడంతో వేలాది రూపాయలు ఖర్చు అవడంతో తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో స్థానిక నాయకుల సహాయంతో ఎమ్మెల్యే ,డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజుదృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనేస్పందించిఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు. దీనితో శ్రీనివాస్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 23వేల 798 రూపాయలు మంజూరు కావడంతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద చెక్కును

- తరువాయి 2లో..

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు





**- డిసిసి అధ్యక్షులు రాజనాల,పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్**

కైకలూరు, మేజర్‌న్యూస్: కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్ మోహన్ రావు పాల్గొన్నారు. రాజనాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే సమన్యాయం జరుగుతుందని అలాగే 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిల అవడం నూటికి నూరు శాతం జరుగుతుందని దానికి తగ్గట్లుగా మనందరం కష్టపడాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం సూపర్ సిక్స్ అని అబద్ధాలు చెప్పిందని అలాగే ఎలక్షన్ల ముందు మహిళలకు ఉచిత బస్సు అని ప్రకటించి ఇప్పటికీ దాన్ని అమలు పరచలేదని ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం అని పేదలకు మంచి జరగాలంటే రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు,

పేదలకు మంచి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అది సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడానికి మన అందరం కష్టపడాలని కోరారు. నాలుగు మండలాల అధ్యక్షులను నియమించి నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సెక్రెటరీ కె ఎస్ ఎన్ మూర్తి, జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆచవరం సర్పంచ్ కట్ట నాగరాజ్ గౌడ్, కైకలూరు మండల అధ్యక్షులు కోయలగడ్డ పుల్లయ్య,కలిదిండి మండల అధ్యక్షులు ఇదా పద్మారావు, మండవల్లి మండల అధ్యక్షులు కృష్ణ, ముదినేపల్లి మండల అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ప్రకాష్ రావు ఇంటూరి, కలిదిండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సామెల్ రాజ్, కలిదిండి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల కుమారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో ఎమ్మెల్యే చింతమనేని పూజలు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సాలువాలతో సత్కరించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందించారు.ో టిడిపిక్లస్టర్ఇంచార్జ్ మంచినేని శ్రీనివాసరావుకార్యకర్తలు పలువురు కూటమినాయకులు,ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### నేడు కె.ఇల్లిందపర్రుకు హెూం మంత్రి అనిత,ఎమ్మెల్యే రాధాకృష్ణ రాక

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రాయ్ ల విగ్రహావిష్కరణ,తారు రోడ్డు ప్రారంభోత్సవమునకు ఈ నెల 13వ తేదీ మంగళవారం హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత,శాసన సభ్యులు అరిమిల్లి రాధకృష్ణ,పశ్చిమ గోదావరి జిల్లా టీడి పి అధ్యక్షులు మంతెన రామరాజు తదితరులు హాజరుకానున్నట్లు కాకుల ఇల్లిందలపర్రు టీడిపి అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ గణేష్ తెలిపారు. అంబేద్కర్, జగజ్జివన్ రాయ్ విగ్రహాలను టీడిపి నాయకులు బొల్లెంపల్లి వెంకటేశ్వరావు బహుకరించినట్లు ఆయన చెప్పారు. కాకుల ఇల్లిందలపర్రు అరుంధతి సంఘ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

## వ్యక్తిగత సబ్సిడి ఋణాల కొరకు మైనారిటీల దరఖాస్తులు ఆహ్వానం

ఏలూరు,మేజర్ న్యూస్ : 2025-2026 ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత సబ్సిడి ఋణాల కొరకు అర్హులైనటువంటి మైనారిటీ(ముస్లిం, క్రైస్తవులు, బుద్ధులు, జైనులు, సిక్కులు,పార్సీలు) ఆభ్యర్థుల నుండి దరఖాస్తులును ఆన్ లైన్ లో https://apob-mms.apcfss.in సైట్ ద్వారా స్వతహాగా గాని దగ్గరలోని మీసేవ లేదా ఇంటర్నెట్ సెంటర్ లో అప్లై చేయ వలసిందిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం సోమవారం తెలిపారు. పూర్తి వివరముల కొరకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, కలక్టరేట్ కాంపౌండ్, ఏలూరు లేదా ఫోన్ నెంబర్ :08812-242463 ను సంప్రదించవచ్చున్నారు.

## ఉపాధి హామీ కూలీల రూ.45 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు బకాయి పడ్డ సుమారు 45 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) నాయకులు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రంసమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గత మూడు రోజులుగా జిల్లాలో వివిధ మండలాలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ,ఆయా మండలాల నాయకులు పర్యటించి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకుల దృష్టికి వచ్చిన అనేక సమస్యలను జిల్లా కలెక్టర్కు వివరించడం జరిగింది. 2025 మార్చి 17 నుండి మే 10వ తేదీ వరకు జిల్లాలో ఉపాధి పనులు చేసిన కూలీలకు 45 కోట్లు కూలి డబ్బులు బకాయి ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు కలెక్టర్ వివరించారు. ఉపాధి కూలీలు తాము చేసిన పనికి 15 రోజులకే వేతనాలు వస్తాయని ఉద్దేశంతో పనులకు వస్తున్నారని, 8 వారాలు,10 వారాలు కూలి డబ్బులు పెండింగ్ పడితే కూలీల జీవనం కష్ట సాధ్యమవుతుందని వారు కలెక్టర్కు తెలిపారు. తక్షణమే జిల్లాలో బకాయి ఉన్న 45 కోట్ల రూపాయలను కూలీలకు చెల్లించాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుగ్గల ప్రభాకర్, గుదే ఆశీర్వాదం, అరగెల యోహాన్, పెండ్లి భూషణం,యడ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 9నెలల్లో 332 మందికి రూ.3 కోట్లు సిఎం సహాయనిధి

మొదటిపేజి తరువాయి

తెలిపారన్నారు.గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసంవేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు ,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేదప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : మంత్రి 'నిమ్మల'

మొదటిపేజి తరువాయి

మంత్రికి దారి వెంబడి పెనుమర్రు ప్రజలు నీరాజనాలు పలుకుతూ మహిళలు రైతులు వృద్ధులు, యువతీ యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి పని నోచుకోలేదని, ప్రధానంగా రైతులు గురించి పట్టించుకోలేదని తెలిపారు. కాలవల్లో త్రవ్వక పనులు చేపట్టకపోవడంతో పూడిక వలన శివారు భూములకు నీరు అందక గత ఐదేళ్లు దాల్వా పంటలు సైతం రైతులు నష్టపోయారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల త్రవ్వకం, గ్రావెల్ రహదారులు, కాంక్రీట్ గోడ నిర్మాణాలు, వంటి పనులు చేపడుతుందన్నారు. దీనివలన భవిష్యత్తులో ఆఖరి ఎకరం వరకు, ఆఖరి రైతు వరకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం సూక్ష్మస్థాయిలో పనిచేస్తున్నామని చెప్పారు. మేడపాడు పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ను ప్రారంభించి ఆయనే స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోడి విజయభాస్కరరావు, భాను వెంకట నరసింహారావు ( నాని), రామభద్రం రాజు, టిడిపి య లమంచిలి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్ది రాజు, బొప్పన కిషోర్ కూటమి నాయకులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల ప్రగతిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలి

మొదటిపేజి తరువాయి

కట్టుకోవాలనేది జీవిత కల అని,వారి కలను మీ ద్వారా నెరవేర్చే ందుకు కృషి చేయడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు .అదనపు ఆర్థికసాయం అందజేసిన ఎస్సీ, ఎస్టీ,బీసీ, ఆదివాసులు 4,766 మందికి డబ్బులు బ్యాంకులో జమ అయ్యాయని కనీసం వారం రోజుల్లోగా 2 వేల ఇండ్లకు స్టేజీ మార్పు జరగాలని స్పష్టం జిల్లా కలెక్టరు చేశారు.కొన్ని మండలాల్లో గృహ నిర్మాణాల పురోగతి చాలా తక్కువగా ఉందని ఆర్థికంగా ప్రభుత్వ సహాయం,కొంత ఖర్చు పెట్టుకోగలిగిన పరిస్థితి ఉన్నను గృహ నిర్మాణాలలో వేగం ఎందుకు లేదని ప్రశ్నించారు. మన జిల్లా గృహ నిర్మాణాల ప్రగతిలో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో ఉందని, రానున్న పది రోజుల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలోఉండేలాకృషి చేయాలని ఆదేశించారు.డబ్బులు బ్యాంకులో జమ అయిన లబ్ధిదారులతో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడతానని మాకు ఏ అధికారి డబ్బులు పడ్డాయని చెప్పలేదని చెప్పితే చర్యలు తీసుకుంటానని అన్నారు. శనివారం మరల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని ఇండ్ల నిర్మాణ ప్రగతి కనపర్చకపోతే చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హుకుం జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి జి.సత్యనాయణ,డిఇలు డి.రమాకాంత్, జి.రామకృష్ణ, ఆయా మండలాలు,ఆయా పురపాలక సంఘాలు నుండి కమీషనర్లు,యంపిడివోలు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఉప సభాపతి 'రఘురామ'

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అందజేశారు. ఈకార్యక్రమం లో ఉండి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కామన రాంబాబు, గొల్లలకోడేరు గ్రామ టిడిపి అధ్యక్షులు కమ్మిలి రాంబాబు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**– నియోజకవర్గా న్ని అన్ని విధాల అభివృద్ధి చెందేలా కృషి**

**– ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్**



**నరసాపురం రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని లిఖితపూడి గ్రామంలో ఏపీ ఐఐసి నిధులు రూ.13.60 కోట్లతో నిర్మించే ప్లాంటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణమునకు సోమవారంప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, రాష్ట్ర ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఎం ఎస్ ఎం ఈ ల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం చిన్న ఇండస్ట్రియల్గా అభివృద్ధి చెందాలని రాష్ట్రంలోని175 నియోజకవర్గాలలో మంచి ఆలోచనతో ఎంఎస్ఎం ఈనిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. నరసాపురం నియోజకవర్గం ఇండస్ట్రియల్ గా వెనుకబడి ఉన్నదని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్కళ్యాణ్ వద్ద అనేక మార్లుప్రస్తావించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మండలంలోని లిఖితపూడి గ్రామానికి ఈ అవకాశం రావడం జరిగిందన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ మన రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు ఇండస్ట్రియల్గా హైదరాబాదు, విశాఖపట్నం మాత్రమే అభివృద్ధి చెందటం జరిగిందని అన్నారు. ఒక ప్రాంతం కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, ప్రాంతాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పారిశ్రామికంగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసి నైపుణ్యం కలిగిన వారికి స్థానికంగా ఉపాధి కల్పించే ఆలోచనతో ఎం ఎస్ ఎం ఈ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ఆర్డిఓ దాసిరాజు, జోనల్ మేనేజర్ కె.బాబ్జి,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ జి జ్యోతి, తహసిల్దార్ అయితం సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఎంపీపీ మైల బత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, పోలిశెట్టి శ్రీనివాస్, కొల్లు పెద్దిరాజు,గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**నరసాపురం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హాజరయ్యారు. ఆయనతో పాటు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి బలమైన పునాది వేసే ప్రయత్నం జరుగుతోందని నాయకర్ అన్నారు.

అందరికీ పార్టీ ఆలోచనలు, లక్ష్యాలు చేరే విధంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్పై ఫోక్స్ కేసు నమోదు చేయాలి

**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామంలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ కె.కృష్ణారావు పై ఫోక్స్ కేసు నమోదు చేయాలని భీమవరం మండలం చిన అమిరం గ్రామానికి చెందిన రాయపు రెడ్డి వీర్రాజు సోమవారం మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల్లోకి వెళితే 16 సంవత్సరాల వయసుగల తన కుమార్తె ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ప్లస్ టు చదువుతుందని మార్చిలో పరీక్షలు రాసిందని, ఆస్కూల్లో ప్రిన్సిపల్ హోదాలో ఉన్నకృష్ణారావు తమ అమ్మాయిని మానసికంగా, శారీరికంగా వేధించేవాడని, తనచాంబర్కు పిలిపించుకుని శరీరాన్ని తాకుతూ అసభ్యంగా ప్రవర్తించేవాడని ఈ విషయాలను ఎవరికైనా చెబితే పరీక్షలలో పాస్ కాకుండా చేస్తానని బెదిరించేవాడని పేర్కొన్నారు. అంతేకాకుండా చంపుతానని కూడా హెచ్చరించేవాడని, అందువల్ల అమ్మాయి అతనికి భయపడి ఈ విషయాలను ఎవరికీ చెప్పుకోలేక తనలో తానే కృంగిపోయదని, తన మానసిక పరిస్థితి చూసి తాము ఎన్నిసార్లు అడిగినా తమకు జరిగిన విషయాన్ని ఏనాడు చెప్పలేదని తెలిపారు. చివరికి ఒక రోజు ఛాంబర్లోకి పిలిపించుకుని తమ కుమార్తె పై అత్యాచారయత్నం కి ప్రయత్నించడంతో ఆమె తప్పించుకొని బయటకు పరిగెట్టడంతో పడిపోయి కాలికి గాయం అయిందని,ఆ దృశ్యాన్ని చూసిన వైస్ ప్రిన్సిపల్ అమ్మాయిని ఏమైంది అని అడగగా జరిగిన విషయాన్ని చెప్పగా ఆమె ప్రిన్సిపల్కి వార్నింగ్ ఇచ్చి జరిగే విషయాన్నీ బయటకు వెలితే తమ స్కూలు పరువు పోతుందన్న ఆలోచనతో ఆ విషయాన్ని మరుగున పెట్టారన్నారు. ఇంత జరిగిన ఏనాడు తనకు జరిగిన అన్యాయాన్ని తమకు చెప్పలేదని కానీ నిన్న యూట్యూబ్ ఛానల్ లో ఆ స్కూల్ మూసి వేస్తున్నట్లు ఆ స్కూల్ యాజమాన్యంలో ఏవో గొడవలు ఉన్నట్లు ప్రసారం కావడంతో అప్పుడు ధైర్యం తెచ్చుకుని తమ అమ్మాయి ఇన్నాళ్లు తనకు జరిగిన అన్యాయాన్ని తమకు చెప్పుకుని తన పడ్డ మానసిక క్షోభ ను వెళ్లగక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళు తమ అమ్మాయి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రిన్సిపల్ కృష్ణారావు పై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని రాయపు రెడ్డి వీర్రాజు ఆ ఫిర్యాదులో కోరారు.

# 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**పెనుగొండ,మేజర్న్యూస్:** లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఉమ్మడిగా 11 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఎస్కే పాదుషా ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులందరికి కనీసం26,000 ఇవ్వాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అధిక ధరల అరికట్టాలని, బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 20వ తేదీన జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు తమ పనులు నిలుపుదల చేసిపాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, విశాఖ స్టీల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పి వెంకట్రావు, సత్యవతి, ఎస్ మంగ, చలుమూరి సత్యవతి, మరడాని నాగలక్ష్మి, కర్రీ అరుణ, పూలపల్లి మంగ, మల్లుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఈడా చైర్మన్ శివప్రసాద్కు
# మేయర్ అభినందనలు..



**ఏలూరు,మేజర్న్యూస్ :** పెద్దిబోయిన శివప్రసాద్కు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్గా నియమితులైన సందర్భంగా పవర్ పేటలోని శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో శివప్రసాద్ ను సన్మానించిన నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము పద్మ శామ్యూల్ తదితరులు.

# ఘనంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు





**ద్వారకతిరుమల,మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగాచిన్న వెంకన్న ఆలయ తొలి మెట్టు వద్ద బిసి నాయకుల ఆధ్వర్యంలో టెంకాయలను కొట్టి పూజలు నిర్వహించారు.రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి కూరాకుల బుజ్జి మాట్లాడుతూ పల్లా శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని స్వామివారి పాదాల దగ్గర పూజలు నిర్వహించినట్లు తెలిపారు.అలాగే ప్రథమ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కూరాకుల బుజ్జి టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రెటరీ,కాట్రు బాలకృష్ణ,మద్దాల వెంకటేశ్వరావు, కొండారెడ్డి,మాగంటి మురళీకృష్ణ, పాల్గొన్నారు.

# 'అనూహ్యం' నాటికకు ఉత్తమ అవార్డులు

**– ఉత్తమ హాస్యనటుడిగా హరిబాబు**



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా గరివిడి కల్చరల్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలలో పాలకొల్లు నటీనట సంక్షేమ సమాక్య వారు ప్రదర్శించిన అనూహ్యం నాటికకు ఉత్తమ బహుమతులు పొందినట్లు.రచయితతాళబత్తుల వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఉత్తమ ద్వితీయ నటుడు రాజర్షి. ఉత్తమ హాస్య నటుడు గుడాల హరిబాబు. ఉత్తమ జ్యూరీ అవార్డు మాదిరెడ్డి శ్రీనివాసు. ఉత్తమ సంగీతం సాయితేజ పొందినట్లు తెలిపారు. నాటిక ప్రదర్శనను సినీ నటులు నరసింహారాజు.జయలలితతిలకించి ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరమీద మేము నటించే నటన కంటే ప్రత్యక్షంగా నటనను ప్రదర్శించే నటులు గొప్పవారని అభినందించారు.అనంతరంకళాకారులనుసత్కరించి మెమొంటో లను అందజేశారు.ఈనాటిక రచన తాళబత్తులు వెంకటేశ్వర రావు. దర్శకత్వం కత్తుల రామ్మోహన్.నిర్వహణగుడాల హరి బాబు. జ్యోతిరాణి. మాధవి.శ్యాంకుమార్.. న్యాయ నిర్ణేతలుగా మానాపురంసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారనీ తెలిపారు.

# విధేయులకు పట్టం కట్టిన ప్రభుత్వం

## - వలవల బాబ్జీకీ,ఆకాశపు స్వామికి పలువురు అభినందనలు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందుతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)కి రాష్ట్ర భవన,ఇతర నిర్మాణ కార్మికుల చైర్మన్‌గా, ఆంధ్రప్రదేశ్ టైలర్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్గా ఆకాశమ స్వామిని ఏపీ ప్రభుత్వం నియమించింది.

ఈ సందర్బంగా ఇంచార్జ్ బాబ్జి విలేకరుల తో మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈపదవికి నాయ్యం చేస్తానని ఇంతటి మంచి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, అలాగే రాష్ట్ర తెలుగుదేశం పార్టీఅధ్యక్షులుపల్లాశ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలియ చేసారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ బాబ్జిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ విశ్వదుర్గేశ్వరి అమ్మవారి దగ్గర పూజ చేయించినటువంటి వస్త్రాన్ని తీసుకుని వచ్చి బాబ్జిని, స్వామిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎఐటియుసి భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు వలవల బాబ్జీని ఆయన నివాస గృహంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ తరపున పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో నలభై లక్షలమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఈ బోర్డు పనిచేస్తుందని, 2009 లో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దానిని క్రియాశీలం చేసి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను వివరించారు. దానికి వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) స్పందిస్తూ కార్మికుల సంక్షేమానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికసంఘం గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పట్నాల రాంపండ, మాజీ కౌన్సిలర్లు రామావతి, గొర్రెల సునీత, సుభద్ర పలువురు కోటమ్మ నాయకులు అభినందించారు.

## దివ్యాంగుల పిల్లల ప్రవేశ ప్రత్యేక కార్యక్రమం




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో మండల విద్యా శాఖ అధికారులు వి.హనుమా, పి.ఎం.కె. జ్యోతి ప్రత్యేక అవసరాల పిల్లల ప్రవేశ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించారు. మండల విద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ మే నెల13వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి బడి వయసు ఉన్న, బడి బయట ఉన్న దివ్యంగుల పిల్లలను గుర్తించి పాఠశాలలో పేర్లు నమోదు చేయించి సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు భవిత కేంద్రంలో కల్పిస్తున్న సదుపాయాలు దివ్యాంగుల పిల్ల తల్లిదండ్రులకు కరపత్రాలద్వారా అవగాహన కల్పించి పిల్లల చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని దివ్యాంగుల పిల్లల కు ప్రభుత్వం పరీక్షల్లోనూ ఉద్యోగాల్లోనూ రాయితీలు కల్పించిందన, దివ్యంగుల పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు, ఎం.చంద్రకుమారి, ఎస్‌కే బాల ఈశ్వరయ్య, మండల సిఆర్పిలు నానిబాబు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాగంటికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు చాగంటి మురళీకృష్ణకి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాడి సిఎంఎస్ చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా కొప్పర్రు ఎంపిటిసి- 1 పత్తి లక్ష్మీ సంపూర్ణ రామకృష్ణ, పోలిశెట్టి గణేశ్వరరావు ,రావూరి సురేష్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పళ్ళ సత్యనారాయణ, పోలిశెట్టి వీరప్ప,ముక్కుతాతాజీ, పోలిశెట్టికొండ, సీనియర్ నాయకులు, చాగంటి మురళీకృష్ణకి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు.

# ఉపాధ్యాయ ఖాళీలను బ్లాక్ చేయవద్దు

## - ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదరి రమణ విజ్ఞప్తి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రానున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో ఏ ఒక్క ఉపాధ్యాయ ఖాళీని బ్లాక్ చేయకుండా అన్ని ఖాళీలు ఉపాధ్యాయ బదిలీల్లో ప్రకటించాలని ఏపీటీఎఫ్ (1938) పశ్చిమగోదావరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రమణ రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా సోమవారం రమణ మీడియాతో మాట్లాడుతూ నాడు ఏపీటీఎఫ్ (1938)ప.గో.జిల్లాశాఖకార్యవర్గ సభ్యులతో హేతుబద్దీకరణ, బదిలీల నిబంధనలపై చర్చ కోసం ఆన్లైన్ సమావేశం నిర్వహించామని తెలియజేశారు. ఓవైపు డీఎస్సీ నిర్వహణకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ఖాళీలను బ్లాక్ చేయవద్దని రాష్ట్ర విద్యా శాఖ వారికి విజ్ఞప్తి చేశారు. దీనివల్లసుదూరప్రాంతాలలోసుదీర్ఘంగా పనిచేసిన ఉపాధ్యా యులు కొన్ని ఉద్యోగాలు కోల్పోతారని ఆయనఅన్నారు.ప్రాథమికోన్నత పాఠశాలలకు ఏడు స్కూల్ అసిస్టెంట్లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయాల ప్రకారం ఒక పాఠశాలలోని 3,4,5 తరగతులను వేరొక మోడల్ ప్రాథమిక పాఠశాలలో కలిపినప్పుడు పిల్లలతో పాటు ఆపాఠశాలలోని ఉపాధ్యాయు లను కూడా కలపాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల ఉపాధ్యాయులు నష్టపోతారన్నారు. ఇకరోల్‌తో సంబంధం లేకుండా ప్రతీఉన్నతపాఠశాలకు ప్రధానోపాధ్యా యుడి పోస్టు మంజూరు చేయాలని, సమాంతరమీడియం కొనసాగించా లని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.బేసిక్‌ప్రైమరీ స్కూల్ మాదిరిగానే ఫౌండేషన్ స్కూల్స్‌లోకూడా1:20 నిష్పత్తిలో ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు బి. దుర్గాప్రసాద్, వేమూరి శ్రీవల్లి, ఏఎన్ వి సుభాషిణి, దాసరి తిరుమలేశ్వరి,పెద్దాడ రాజేశ్వరరావు జి.శ్రీనివాస్ ,ఎ.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చదరంగం పోటీల బ్రోచర్ విడుదల ..



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నూలిసాయి అభయ్ మెమోరియల్ ఏపీస్టేట్ అండర్ 19 ఓపెన్ అండర్ మహిళలచదరంగం పోటీలు బ్రోచర్ను ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్ సోమ వారం విడుదల చేశారు. స్థానిక హైవే కళ్యాణ మండపం నందు ఈనెల 28న ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. జన సేన పార్టీ ఆఫీసులో బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈపోటీలను నిర్వహించడం అభినందనీయమని బిజీ బిఎస్ ఉమెన్స్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ నూలి శ్రీనివాస్ ని అభినందించిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నూలి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగాతన కుమారుడు పేరిట 64 వేల రూపాయల నగదు బహుమతితో నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ చెస్ అకాడమీ సెక్రటరీ ఎస్ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మొత్తం ఈ పోటీలకి అన్ని జిల్లాల నుండి సుమారు 400 మంది చిన్నారులు పాల్గొంటున్నారని,ఈపోటీల్లోపాల్గొను క్రీడాకారులం దరూ 19 సంవత్సరాల లోపు బాలబాలికలై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు జక్కం బాబ్జి పాల్గొన్నారు.

## విజ్ఞాన తరగతులు పరిశీలించిన సిఐ



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వే సవి జ్ఞాన తరగతులలో భాగంగా సోమవారం విద్యార్థులకు సులభమైన రీతిలో శిక్షణ ఇచ్చారు.రిసోర్స్ పర్సన్ గెల్లిశ్రీనివాస్ కెరీర్ గైడెన్స్ స్వీయ అవగాహన శారీరిక మానసిక సామాజికమైన వారి ఆసక్తులు బలాలు బలహీనతలు పై అవగాహన గణితములో మెలకువలు గురించి వివరించారు.సాఫ్ట్ స్కిల్స్ గురించి డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్‌పిల్లలకుఅవగాహన కల్పించారు.

నరసాపురం సిఐ యాదగిరి వేసవిజ్ఞాన తరగతులను సందర్శించి,వారు నేర్చుకుంటున్న విషయాలపై కొన్ని ప్రశ్నలు అడిగి. తెలుసుకుని, పిల్లలను అభినందించారు.ఈకార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు,నాగజ్యోతి, సూర్యం బాబు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు ఈ వేసవి జ్ఞాన తరగతులు జూన్ 6వ తేదీ వరకు జరుగుతాయని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొన వలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ కుమారి జి ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

## 'దేశం' నేత నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన 'కొల్లు'



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా నియమితులైన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లు పెద్దిరాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాయుడు నివాసానికి ఆయన వెళ్లారు. ఆయన నివాసంలో ఈసందర్భంగాపెద్దిరాజుని దుస్సాలువాలతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ ఆవిర్భావం నుండి చేసిన కృషికి ఫలితం దక్కిందని నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కం శ్రీమన్నారాయణ, మల్లాడి మూర్తి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చేది వైసిపి ప్రభుత్వమే





## - నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మురళీకృష్ణంరాజు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం మాజీ ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ నివాసంలో కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన మురళీ కృష్ణంరాజు. వచ్చేదిమనప్రభుత్వమే,కొట్టు సత్యనారాయణ నాయకత్వంలో, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని, కూటమి ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందనీ, ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి, కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మురళి కృష్ణంరాజు విమర్శించారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు అందరూ నిత్యం ప్రజల్లో ఉండి,ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన పోరాడాలని సూచించారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయిన వెంటనే అన్ని పథకాలు కొనసాగుతాయని, నిరుపేదలకు, మహిళలకు, రైతన్నలకు, కార్మికులకు, అని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రతిఇంటికి తెలియజేయాలని సూచించారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను, నాయకులను గుర్తించి రివిజినల్ కోఆర్డినేటర్‌బొత్స సత్యనారాయణ,జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, ముఖ్య నాయకుల సూచనలతో రాష్ట్ర పార్టీకి తెలియజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి సంపత్, చెన్న జనార్దన్ రావు,కర్రీభాస్కరరావు, బద్దాని శ్రీనివాస్‌పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర బోధన



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ స్థానిక సెంట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుడు కె.మోహన్ మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను విపులంగా అర్థమయ్యే రీతిగా తెలియపరచారు. బాల,బాలికలను చదివిన భాగంలో కొన్ని ప్రశ్నలు అడుగుట జరిగినది. అనంతరం నిడమర్తి ఉమా రాజేశ్వరరావు అనువాదం చేసిన'తాత తపన మనవడి మథన' పిల్లల కథను బాల,బాలికలచే చదివించడం,పుస్తక సమీక్ష చేశారు. తరువాత విద్యార్థిని విద్యార్థులకు ఇండోర్ గేమ్స్‌లో భాగంగా చెస్,క్యారమ్స్ ఆటలు నేర్పించి ఆడించారు. ఈ కార్యక్రమంనకు 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఘనంగా వైసిపి నేత సిదరాల ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో సిదరాల ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగామండలం ఎంపీపీ ముసునూరి వెంకటేశ్వర రావు, పంచాయతీ ప్రెసిడెంట్ అన్నపునేని శాంతారావు, ధర్మేంద్ర, కండవల్లి ప్రసాద్, ముళ్లపూడి సౌరి,గ్రామస్తులు పాల్గొని కేక్ కట్ చేసి సిదరాల ప్రసాద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్ క్రాస్ సేవలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా సోమవారం పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, మాట్లాడుతూ జిల్లాలో 2024 - 25 సంవత్సరంలో రూ.36 లక్షలు వివిధ శాఖలు సభ్యత్వ రుసుముద్వారా అందజేయడం జరిగిందని, వినూత్నంగా ప్రభుత్వ శాఖలచే రక్తదాన శిబిరాలు ఏర్పాటు, రూ.3 కోట్లతో బ్లడ్ బ్యాంక్, డేకేర్ తలసేమియా సెంటర్ ఏర్పాటు తదితర రెడ్ క్రాస్ సేవలలో పాలుపంచుకున్నందుకు జిల్లా గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలన్నింటినీ ముందుండి నడిపించిన మన జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందనీయుల న్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో జిల్లా రెడ్ క్రాస్‌కు సేవలందిస్తున్న జిల్లా, డివిజన్, మండల అధికారులు, రెడ్ క్రాస్ సభ్యుల సమిష్టి కృషితో జిల్లాకు గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందని, ఇది వారందరి విజయం అన్నారు.అత్యధిక రెడ్ క్రాస్ సభ్యత్వం రుసుము డిఆర్డిఏ రూ.5,22,531, జిల్లా గ్రామపంచాయతీ రూ.4,26,250, భీమవరం తహసిల్దార్ రూ.2,71500, పరిశ్రమల శాఖ రూ.2,41,000, తాడేపల్లిగూడెం తహసిల్దార్ రూ.2,00,100 వసూలు చేసినందుకు ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. వీరితోపాటు 37 శాఖలు రెండు లక్షల రూపాయలు లోపు సభ్యత్వ రుసుమును వసూలు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే ఏ జిల్లాలో లేని విధంగా వినూత్నంగా ప్రతి శాఖచే ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారం రెండు బ్లడ్ బ్యాంక్ క్యాంపులను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ప్రమాదాలు, గర్భిణీ స్త్రీలు, తల సేమియా బాధితుల అవసరాల కోసం ప్రతి ఏడాది 25వేల యూనిట్లు రక్తం అవసరం కాగా 19 వేల యూనిట్లు మాత్రమే సిద్ధం చేయగలిగామన్నారు. ప్రతినెల 3 వేల యూనిట్లు నుండి 6 వేల యూనిట్ల రక్త సేకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, ఐసీడీఎస్ పిడి బి సుజాత రాణి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డిఎంహెచ్వోడాక్టర్ జి.గీతాబాయి,డిఇఓ ఇ.నారా యణ, ఏపీసి శ్యాంసుందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉన్నారు.

## మాలల మహా రణభేరికి తరలిన నాయకులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మాలల ముద్దుబిడ్డ,ఎస్సి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమ సూర్యుడు, మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి.వి.రావు 73వ జయంతిని పురస్కరించుకుని, కాకినాడ జిల్లా మెరికాలిన్ హైస్కూల్ మైదానంలో జరగబోయే సభకు,ఉభయ తెలుగు రాష్ట్రాల మాల జే.ఏ.సి చైర్మన్ పండు.ఆశోక్ కుమార్ ఆద్వర్యంలో భారీ సభ జరుగుతుందని తెలిపారు. మాలమహానాడు వ్యవస్థాపాకులు స్వర్గీయ పి.వి.రావు 73వ జయంతి సందర్భంగా పాలకొల్లు గాంధిబొమ్మల సెంటర్ నందుపి.వి.రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం 6 కార్లలో గుమ్మాపు సూర్య చంద్రరావు ఆధ్వర్యంలో బయలుదేరారు.ఎస్సివర్గీకరణ చెయ్యాలని పదే పదే పాకులాడే కేంద్ర,తెలుగు రాష్ట్రా ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామన్నారు,ఈకార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు గుమ్మాపు.సూర్య వరప్రసాద్ రావు,వివిధ మండల,జిల్లా, రాష్ట్ర నాయకులు కొర్రపాటి.వీరాస్వామి,వడ్లపాటి.ఆనంద్ రాజు,దేవా.రాజేష్, బుంగా. జయరాజు,ఇంజేటి.కుమార్‌స్వామి, కోరం.ముసలయ్య, పీతాని.పుష్పరాజ్,బొందా.బుజ్జిబాబు పిల్లి.శ్యామ్, తొండ .శ్రీనివాస్,రావి.సుదీర్ బాబు, పెదపాటి. రాజేష్, ఉటాల.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అలంకరణలో పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పట్టిసీమ భద్రకాళీసమేత వీరేశ్వరస్వామి ఆలయానికి సోమవారం భక్తుల తాకిడి ఎక్కువయ్యింది.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తూర్పుగోదావరి జిల్లా,మద్రాసు ప్రాంతాల నుండిభక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలునిర్వహించితీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆలయంలో భస్మార్చన, మంత్ర పుష్పం, పంచామృతఅభిషేకం,బిల్వార్చన,మహన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాలునిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో ఉన్న భద్రకాళీ, లక్ష్మీ గణపతి, కాలబైరవుడు, నవగ్రహాలకు ,ఆలయ ఆవరణ వెలుపల ఉన్నక్షేత్రపాలకుడు భావన్నారాయణ స్వామి,సీతారామ చంద్రస్వామి,ఆంజనేయస్వామి, సుబ్రమణ్యే శ్వరుడు ఆలయాలను భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. గుడ్డిగూడెం నుండి 15మంది భక్తులు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జనసేన మండల కన్వీనర్ గునపర్తి చిన్ని ఇతర జనసేన నాయకులు సరిహద్దులో సైన్యం క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది వెంకట్రాజు భక్తులకు పులిహోర ప్రసాదం,మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక బ్రాహ్మణులు ర్యాలి చం ద్రశేఖర్, ప్రశాంత్, సుబ్రమణ్యం అభిరామ్‌తదితరులుపూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణ ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పెంచాలి

**- జిల్లా కలెక్టర్‌ని కోరిన ఎస్సీ నాయకులు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుచున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ కుల సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌ని కలిసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందటానికి ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి 10వ తేదీ ఆఖరు అని ప్రభుత్వం ప్రకటించిందని కాని 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి సర్వర్ పనిచేయని కారణంగా చాలామంది దరఖాస్తు చేసుకోలేక పోయారని ఈ విషయాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని వివరించారు. కనుక తక్షణమే స్పందించి ప్రభుత్వ దృష్టికి ఈవిషయాన్ని తీసుకువెళ్లి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి మరో 10 రోజులు గడువు పొడిగించి అందరూ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు నేతల రమేష్ బాబు దాసరి నాగేంద్ర కుమార్ మెండెం సంతోష్ కుమార్ నూకపెయ్యి కార్తీక్ మేడిశెట్టి గిరిబాబు పీ బాలరాజు కర్రే అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు పల్లె నిద్ర





**చింతలపూడి,మేజర్‌న్యూస్** : పోలీసు శాఖ ప్రజల రక్షణకు మాత్రమే కాదు. ప్రతి గ్రామస్థుడి తో మానవీయ సత్ సంబంధాలు కలిగి ఉండాలనే సంకల్పం తో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై పల్లె నిద్ర ధర్మాజిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న సిబ్బందితో కలిసి కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, ఎస్ఐ వెంకన్న ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు గ్రామస్తులతో ముఖా ముఖి సమావేశమై వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు భద్రత, నేర నివారణపై అవగాహన కల్పించారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే దిశగా చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగాఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజశేఖర్ గ్రామస్తులు ముఖ్యమైన సమస్యలను గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని గ్రామాలలో నివసిస్తున్నటువంటి ప్రజలు సన్నిహితం తోటి ఒకరినొకరు అర్థం చేసుకునేలాగా నడుచుకోవడం వలన ఎటువంటి అపార్థాలు ఉండవని ఏదైనా చిన్న చిన్న సమస్యలు ప్రజలకు ఎదురైతే పోలీసు వారి సహాయం తీసుకున్న యెడల తక్షణమే సదరు సమస్యపై చట్ట ప్రకారం పరిష్కరిస్తామని సైబర్ క్రైమ్ సంబంధిత ఘటనలు ఎదురైతే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని వారికి వెంటనే సహాయాన్ని అందిస్తారు. అనే అంశంపై అవగాహన అవసరమని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు'డయల్ 112'సేవను వినియోగించుకోవాలని డయల్ 112 కు అందిన సమాచారం మేరకు 10నిమిషాలలో పోలీసు వారు బాధితులకు సహాయం అందిస్తారని ఏదైనా గోప్యమైనటు వంటి సమాచారం ఉన్నయెడల జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్: 9550351100 ద్వారా సమస్యలు సమాచారం పంపించవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరాలు అయిన మాదక ద్రవ్యాల నివారణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వవచ్చని చెప్పారు.

# రీసర్వేలో అవకతవకలు : తహసీల్దార్‌కు కాళ్ల రైతుల ఫిర్యాదు





**కాళ్ళ,మేజర్‌న్యూస్** : గ్రామంలో జరిపిన రీసర్వేలో అవకతవకలు జరిగాయని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కాళ్ళ గ్రామ రైతులు నిరసన చేశారు. కాళ్ళ తహసీల్దార్ కార్యాలయం వద్ద కాళ్ళ గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ బ్రిటీష్ వారి కాలంలో జరిగిన సర్వే ప్రకారం కాళ్ళ వ్యవసాయ భూముల విస్తీర్ణం సుమారు 3,862 ఎకరాలుగాఉందన్నారు.రైతుల భూసమస్యలను తగ్గించి, రెవెన్యూ రికార్డులను ఆధునీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే నిర్వహించారని తెలిపారు. ఈనాటికి కూడా కాళ్ళ వ్యవసాయ భూమి విస్తీర్ణం 3,862 ఎకరాలు అంటే భూమిలో ఏవిధమైన మార్పు లేదన్నారు. భూములను ఆన్లైన్ చేసిన సంధర్భంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని తహసీల్దార్ సుందర్ సింగ్ కు వివరించారు. అనర్హులను 1బిలో నమోదు చేయటం వలన అర్హులమైన మేమంతా రోడ్డున పడ్డామన్నారు. కాళ్ళ గ్రామంలో రీసర్వే జరిగి చాలాకాలం అయినప్పటికీ ఆ వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించకుండా గోప్యతను ఎందుకు పాటిస్తున్నారు అని ప్రశ్నించారు. ఒక్కొక్క రైతుకు ఎకరాకు 2సెంట్ల నుంచి 40 సెంట్లు భూమి వ్యత్యాసం చూపిస్తున్నారని వాపోయారుఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేక బృందంతో రెవెన్యూ రికార్డులను ఆడిట్ చేయించి ప్రస్తుతం జరిగిన రీసర్వేతో సరిచూస్తే గ్రామంలోని భూసమస్యలు పరిష్కారించాలన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్య ను తీసుకెళ్లనున్నట్లు వారు స్పష్టంచేశారు.

# పంట కాలువలోకి మురికి నీరు వదిలితే చర్యలు





**- డి సి వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు హెచ్చరిక**

**ఉండి ,మేజర్ న్యూస్** : పంట కాలువలోకి మురికి నీరు వదిలితే చర్యలు తప్పవని నీటి సంఘం ఉపాధ్యక్షులు మంతెన సాయి లచ్చిరాజు హెచ్చరించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆదేశాల మేరకు ఉండి మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఉండి మండలంలోని మహదేవపట్నం, ఎన్ఆర్ పి అగ్రహారం గ్రామాలలో పంట కాలువను అనుకొని ఉన్న ఇళ్లలో బాత్ రూమ్‌లో వాడే మురికి నీరు, మరుగు నీరు పంట కాలువలోకి వదిలేయడంతో వాటిని అఖిలపక్షం ఆధ్వర్యంలో గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా నీటి సంఘం ఉపాధ్యక్షులు మంతెన సాయిలచ్చిరాజు మాట్లాడుతూ. త్రాగే నీరును కలుషితం చేయడం చాలా దుర్మార్గమని బాత్రూంలో వాడే నీరు డ్రైనేజీలో పంపించాలి కానీ పంట కాలవాల్లోకి కాదని వారన్నారు. ఇప్పటికే చాలా పైపులు గుర్తించడం జరిగిందని వాటన్నింటికీ తీసేయడం జరుగుతుందని నివాసితులు ఇంకుడుగుంత తవ్వుకోవాలని లేనిపక్షంలో డ్రైనేజీలోకి మురుకి వెళ్లేలా చేసుకోవాలని హితవు పలికారు. మేము పైపులు తీసిన తర్వాత కూడా మరలా ఎవరైనా పైపులను నిర్మిస్తే అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఉండి నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన నీరును అందించడమే ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు లక్ష్యం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు,గ్రామ సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, జడ్పిటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి ,తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నెగంటి రూత్ కళ,కిన్నెర వెంకన్న,గ్రామ వైస్ ప్రెసిడెంట్ ముగ్గళ్ళ సత్యనారాయణ, బురిడి సురేష్ బాబు, గళావల్లి ధనుంజయ, కొత్తకోట అనిల్ కనకారావు, పంచాయతీ, సిబ్బంది, ఇరిగేషన్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలకు విస్తృత ప్రచారం

**– మనమిత్ర స్టాండి ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**




**భీమవరం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర గ్రామవార్డు సచివాలయాల శాఖ ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలు విస్తృత అవగాహనకు రూపొందించిన మనమిత్ర స్టాండిలను సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలు అంటే ఏమిటి, ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చు, ప్రయోజనాలేంటి, తదితర విషయాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా గ్రామ,వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి ని ఆదేశించారు. జిల్లాలోని 535 గ్రామ, వార్డు సచివాలయాలకు, ఎంపీడీవో కార్యాలయాలకు, మున్సిపాలిటీలకు "మనమిత్ర" స్టాండిలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించేలా "మనమిత్ర" స్టాండిలను ప్రదర్శించాలని ఆదేశించారు. మనమిత్ర స్టాండ్లను జిల్లాలోని అన్ని ప్రభుత్వ జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై. దోసి రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఏ.వీ అప్పారావు ఉన్నారు.

## మాస్ కాపీలకు అవకాశం లేకుండా

# సప్లమెంటరీ పరీక్షలు





**- 19 నుండి 28వ తేదీ వరకు**

**పది, ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహణ**

**ఏలూరు,మేజర్ న్యూస్** : జిల్లాలో పదవతరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన నిర్వహణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 7707 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 40 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు మే, 19వ తేదీ నుండి 24 వతేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలలో 1004 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నారని, వీరికోసం 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటుచేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. పదవతరగతి పరీక్షల నిర్వహణకు 40మందిచీఫ్ సూపరింటెండెంట్‌లను,4ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమయించడం జరిగిందని, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు 11 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమయించడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో నిరంతరం విద్యుత్ సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,డీఈఓ కే వెంకట లక్ష్మమ్మ,ఉప రవాణా కమీషనర్ కరీం, ఆర్ టిసి డిఎం బి. వాణి, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో





**– జిల్లా కలెక్టరేట్ ఎదుట మండవల్లి గ్రామ మాస్టిన్ కులస్థుల ధర్నా**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మాకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో అంటూ మండవల్లి గ్రామంలోని హిందూ మాస్టిన్ కులానికి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. మా చదువులు కాపాడండి. మా భవిష్యత్తును రక్షించండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతిపత్రం అందజేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆమె ఆర్డీవోకి ఆదేశాలు జారీ చేశారు. ముందుగా జరిగిన ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాలుగా మండవల్లిలో హిందూ మాస్టిన్ షెడ్యూల్ కులమునకు సంబంధించిన 100 కుటుంబాలకు పైగా కూలి పనులు, ఇతర వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ఉండగా గుడివాడ ఆర్డీవో హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత కైకలూరు నియోజకవర్గం ఏలూరుజిల్లా పరిధిలోకి వచ్చిన నాటినుండి వీరికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు చదువులకు మరియు వివిధ ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చర్యలు చేపట్టి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా బాధితుడు బి.రాముడు మాట్లాడుతూ హిందూ మాస్టిన్ షెడ్యూల్ కులమునకు చెందిన మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడం వలన నష్టపోతున్నామని, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నామని మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుద్ధుల చంటి, బుద్ధుల అస్మిత, ఎన్. రిషిత, బి.వెంకటరమణ, ఎన్.తేజస్విని పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు అండ



**– ఈడా చైర్మన్ శివ ప్రసాద్‌ను అభినందించిన ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** టిడిపి బలోపేతానికి విశేష కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు అన్నివిధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా కల్పించారు. క్లిష్టపరిస్థితుల్లో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్‌కు ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ పదవి దక్కడం సంతోషదాయకమని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన నగర పార్టీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్‌కు అభినందన సభ నిర్వహించారు.

ఎమ్మెల్యే బడేటి చంటితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు దుశ్శాలువాలు, పూలదండలు, బొకేలాతో శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి క్యాడర్ మనస్థత్వాన్ని తెలుసుకుని 2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసిన పెద్దిబోయిన శివప్రసాద్ పనితీరు అత్యంత ఆదర్శనీయమన్నారు. విధేయతే ప్రాధాన్యతగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నాయకులకు నామినేటెడ్ పదవులను కేటాయించడంలో పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పదవులు దక్కించుకున్న వారంతా కృషిచేయాలని సూచించారు. ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ మాట్లాడుతూ తనకు పదవి దక్కేందుకు పార్టీ అధినాయకత్వాన్ని ఒప్పించిన ఎమ్మెల్యే బడేటి చంటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సమర్థవంతంగా పనిచేస్తానంటూ ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# బాధ్యతాయుతంగా,నాణ్యతతో అర్జీలు పరిష్కరించాలి





**– పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 258 : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఎస్ఈ కార్పోరేషన్ ఈఈడి యం.ముక్కంటి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్,శ్రీనివాసరావులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 258 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రాథీమ్ భావన వేడిని తగ్గించేందుకు అనే కార్యక్రమంపై విస్తృతంగా అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

**– అందిన అర్జీలలో కొన్ని –**కలిదిండి మండలం కొచెర్ల గ్రామ నివాసి దాసరి వరహాలు తన భూమిని ప్రక్క వారు ఆక్రమించుకున్నారని, అధికారులు విచారణ చేసి తిరిగి తన భూమిని ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు. పెదవేగి మండలం నడుపల్లి గ్రామ నివాసి కొల్లి మణికుమార్ తండ్రి దుర్గారావు తన కుమారుడు దివ్యాంగుల పెన్షన్ రూ 6 వేలు మాత్రమే వస్తుందని, మంచానికే పరిమితమం అయ్యాడని స్వయంగా పరిశీలించి సదరమ్ సర్టిఫికెటు జారీచేసి రూ 15 వేలు పెన్షన్ ఇప్పించాలని కోరారు. దెందులూరు గ్రామ నివాసి కె.త్రిలోక నాథ చౌదరి అర్జీనిస్తూ పంట బోదె ఆక్రమణకు గురైందని,పంట సాగు చేసేందుకు సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, తగు పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు మండలం పోణంగి గ్రామ నివాసి పలిపే మారయ్య అర్జీనిస్తూ తనకున్న 39 సెంట్ల భూమిని ప్రభుత్వం వారు పేదల గృహ నిర్మాణాలకు కొరకు తీసుకున్నారని, అందుకు సంబంధించి చెల్లింపులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భీమడోలుకు చెందిన పలువురు యంపిటిసిలు అర్జీనిస్తూ యంపిటిసి సభ్యులకు గౌరవ వేతనం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక స్ఫూర్తి భవన్లో ఏపీ ఏపీ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి) పెదపాడు మండల కార్మికుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్ ఏఐటియుసి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి కిషోర్ మాట్లాడుతూ పంచాయతీల నందు పంపు ఆపరేటర్లు, పిట్టర్లు, ఎలక్ట్రీషన్లు, గుమస్తాలు, స్వీపర్లు పలు వృత్తులలో కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా టెండర్ విధానం అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెల్లవారుజామున లేచి ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లోని చెత్తాచెదారం అంతా శుభ్రం చేసే కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలని కోరారు. పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు 010 పద్దు ద్వారా, ట్రెజరీ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల యూనియన్ అధ్యక్షులు ఒంపు గడ్డ ఏసు పాదం, ఉపాధ్యక్షులు పైడి రవిచంద్ర కుమార్, పిట్ట జార్జి, కార్యదర్శి నరహరశెట్టి వెంకటేశ్వరరావు , నత్త ప్రసాద్, సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ తమ్మి రాజు,గెద్దల జోజి, కమిటీ సభ్యులుగా అలకుంట ఎల్లయ్య,కూకటి బాలస్వామి ఆవుల నీలమ్మ,కలపాల దుర్గ లను ఎన్నుకోవడంతోపాటు గౌరవ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ డాంగే, గౌరవ సలహాదారులుగా పి కిషోర్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

## నాటుసారా తయారీని విడిచిపెట్టే వారి జీవితాల్లో నవోదయం

- **ప్రత్యమ్నాయ ఉపాధి కల్పనకు చర్యలు**
- **వారంరోజుల్లో కార్యాచరణ**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర్ణంగా స్వస్తిపలికిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచిపెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధికల్పించేందుకచర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ, వ్యవసాయ, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, సెట్ వెల్, స్కిల్ డెవలప్ మెంట్, జిల్లా పరిశ్రమల శాఖ, బి.సి. కార్పోరేషన్, తదితర శాఖల అధికారులు ఎక్సైజ్ అధికారులతో చర్చించి వారంలోగా తుది జాబితా తయారుచేసి నాటుసారా తయారీకి స్వస్తిపలికిన కుటుంబాలకు జీవనోపాధి మార్గం చూపించాలని ఆదేశించారు. ఆకుటుంబాల అందరిని సమావేశ పరిచివారు ఏ ఉపాధిమార్గం ఎంచుకున్నారో జాబితా రూపొందించాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి వారికి రుణాలు ఇప్పించేందుకు ఎల్డిఎమ్ తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.నాటుసారా తయారీదారులలో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురావాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ.ఆవులయ్య,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు,లైజన్ ఆఫీసర్ షేక్ రమేష్, పలువురు ఎక్సైజ్ సిఐలు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చిన్న వెంకన్న రథోత్సవం







**– రథాన్ని తాడు లాగి ప్రారంభించిన ఆయన చైర్మన్ సుధాకరరావు**

**– చిన్న వెంకన్న సేవలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో వైశాఖ తిరు కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కళ్యాణం మరుసటి రోజున రథోత్సవాన్ని నిర్వహిస్తారు.దానిలో భాగంగా సోమవారం సాయంత్రం 7గంటలకు ఆలయ ఆవరణలో ప్రత్యేక వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు పూజాదికాలను నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ తొలమెట్టు వద్ద మామిడి తోరణాలు అరిటె బోదులు సుగంధ భరిత పుష్పం మాలికలతో మిరుమిట్లు గొలిపే విద్యుత్ అలంకరణలతో అలంకరించిన రథముపై స్వామి అమ్మవార్లను ఉంచి పూజలు నిర్వహించి వార్తలు ఇచ్చారు. భక్తులు టెంకాయలను సమర్పించి హారతులు అందుకున్నారు.రథము ముందు భాగములో మహా కుంభాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. చిన్న వెంకన్న సేవలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఎస్‌వి సుధాకర్ రావు,నివృత్తి రావు, గుమ్మడికాయ కొట్టి రథాన్ని తాడు లాగి ప్రారంభించారు.రథము ముందు భాగంలో చిత్ర విచిత్ర వేషాలు మహిళలు చిన్నారులు కోలాట నృత్యాలతో ఎంతో అట్టహాసంగా గ్రామ ప్రధాన రహదారులలో రథోత్సవానికి నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని హారతులుఇచ్చి టెంకాయలను సమర్పించారు. ఈ క్రమంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా దేవస్థానం అధికారులు, స్థానిక ఎస్సై సుధీర్ భారీ బందోబస్తీని ఏర్పాటు చేశారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ఇండోర్ స్టేడియం నందు సమ్మర్ కోచింగ్ సెంటర్ కి వచ్చే పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణి జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడిపల్లి పార్థసారథినేషనల్ వెయిట్ లిఫ్టింగ్ రెఫరీ బడేటి వెంకటరామయ్య ,డిఎస్‌డిఓ శ్రీనివాసరావు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలకు నిర్ణీత గడువులోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలి





**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అధికారులు అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు అర్థంచేసుకొని చక్కని పరిష్కారాన్ని చూపించాలని, పరిష్కారం కానీ సమస్యలు ఉంటేఅర్జీదారునికి ఏకారణంచేత సమస్యను పరిష్కారంచేయలేకపోతున్నామోఅర్థమయ్యేలా వివరించాలన్నారు.

**– 187 అర్జులు స్వీకరించగా వాటిలో కొన్ని –**పెంటపాడు మండలం ప్రత్తిపాడు శివారు పగులంపాడు గ్రామానికిచెందినగజ్జరపు శంకర నారాయణ అర్జీని సమర్పిస్తూ నా ఇద్దరు కుమార్తెలు, నా భార్య నన్ను ఇంటి నుంచి గెంటేసారని, నేను ప్రస్తుతం ఉండ్రాజవరం వద్ద ఆశ్రమంలో డబ్బులు కట్టి ఉంటున్నానని, ఇప్పటివరకు నా మిత్రులు ఆశ్రమానికి డబ్బు కట్టారని, ప్రస్తుతం వారు కూడా డబ్బు కట్టలేమన్నారని, నా సమస్య గురించి తాడేపల్లిగూడెం ఆర్డీవో గారికి విన్నవించగా నాకు ఏ విధమైన న్యాయం జరగలేదన్నారు. డబ్బు కట్టకపోతే ఆశ్రమం నుండి బయటకు వెళ్లి పొమ్మంటున్నారని, కావున నాకు న్యాయం చేయాలని కోరారు.భీమవరంలోని బలుసుమూడికి చెందిన రమణ కాక్షాయిని దేవి అర్జీని సమర్పిస్తూ, తాను వికలాంగురాలునని (90 శాతం ఆర్థోపెటిక్) ప్రస్తుతం నెలకు 6 వేలు పింఛను పొందుతున్నానని, తాను నిలబడే పరిస్థితి లేదని వీల్ చైర్ కు మాత్రమే పరిమితమయ్యానని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నానని తనకు ప్రభుత్వం ఇచ్చే 15 వేల రూపాయలు పించన్‌మంజూరు చేయాలని కోరారు.పెనుమంత్రమండలం వెలగలవారి పాలెంకు చెందిన వేదాల రాంబాబు తనకు ముగ్గురు కుమారులని, తన రెండో కుమారుడైన వేదాలరమేష్‌ములపర్రు గ్రామంలో నివాసం ఉంటున్నాడని, అతనికి ఒక కొడుకు, కుమార్తె ఉన్నారని వారి ఉన్నత చదువుల కోసం నా పెద్ద కుమారుడు, మూడో కుమారుడు నుండి 20 లక్షల రూపాయలు ఇప్పించానని, అంతేకాకుండా ఒక ఎకరం పొలం కూడా అతనికి రిజిస్టర్ చేయడం జరిగిందని, అప్పటినుండి నా యోగక్షేమాలు పట్టించుకోవడం లేదన్నారు. వాడి సోదరులకు డబ్బు తిరిగి ఇవ్వకుండా,నాయోగక్షేమాలుపట్టించుకోకుండాతప్పించుకు తిరుగుతు న్నాడని, కావున నా కుమారుడు రమేష్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయంచేయవలసిందిగాఅర్జీని సమర్పించారు.భీమవరం మండలం, గొల్లవానితిప్ప గ్రామస్తుడు నవ్వుండ్రు రాజేంద్రప్రసాద్ అర్జీని సమర్పిస్తూ, తనకు భీమవరం పట్టణంలో 150 గజాల స్థలం ఉందని దానిలో ఇల్లు నిర్మించుకోవాలనుకుంటున్నానని, బ్యాంకు లోనుకు దరఖాస్తు చేసుకోగా మున్సిపాలిటీ వారి నుండి ప్లాన్ కావాలన్నారు. దీనిపై మున్సిపాలిటీని సంప్రదించగా స్వీయ ధృవీకరణ సరిపోతుందని ఫ్లెక్సీలు పెట్టారన్నారు. ప్లాను ఇవ్వకపోతే బ్యాంకు రుణం మంజూరు కాదని, కావున దయచేసి మున్సిపాలిటీ వారు బ్లూ ప్రింట్ ప్లాన్ ఇచ్చే విధంగా మున్సిపాలిటీకి ఆదేశాలుఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు, కె ఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, పిజిఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ - బాట కరపత్రాల ఆవిష్కరణ

**- పేదల స్థితిగతులు మార్చేది విద్య మాత్రమే : పొలిమేర**



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** పేదవాళ్ల స్థితిగతులను మార్చి, స్థాయిని పెంచేది చదువు ఒక్కటేనని అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్, రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు.స్థానిక గన్ బజార్ సంఘ కార్యాలయంలో 'గ్రామ-బాట' పేరుతో ముద్రించిన కరపత్రాలను హరికృష్ణ తదితర నాయకులు లాంఛనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గ్రామ బాట అనే పేరుతో వివిధ దళిత వాడలో విద్యా ఆవశ్యకతను గూర్చి వివరించి పాలేరు కూలి వ్యవస్థకు దూరంగా, చదువు కు దగ్గరగా దళిత చిన్నారులు ఉండే విధంగా ఆయా దళిత వాడలలో కలియ తిరగాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న దళిత చిన్నారుల, తల్లిదండ్రులను 10వ తరగతి, ఇంటర్ తప్పిన స్టూడెంట్స్‌నికలిసి చదువుఆవశ్యకతను గురించి తెలియజేసేం దుకు గ్రామ బాట అనే కార్యక్రమాన్ని చేపట్టామని హరికృష్ణ తెలియజేశారు విద్య అనబడే మూడవ నేత్రం లేకుండా అభివృద్ధి చెందలేమని, ఆస్తులున్న,లేకున్నా,చదువే మనకు ఆస్తులు, అంతస్తు లు, గౌరవ, మర్యాదలు తీసుకొస్తుందని అన్నారు.ఫెయిల్ అయ్యారనేసాకుతో కూలీలుగాపాలేరుగామార్చకండి సంవత్సరాలు కష్టపడి చదివించాలని తల్లిదండ్రులకు హరికృష్ణ రెండు చేతులు జోడించి అభ్యర్థించారు, జరగనున్న జరుగుతున్న సప్లమెంటరీ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత దిశగా పరుగులు తీయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కాకాని వెంకటేశ్వర్ రావు ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎస్.రమేష్, ప్రసాద్, శ్రీనివాస్,కే. రవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వివాదం

**- కత్తితో పొడిచి ఒకరి హత్య**





**కాళ్ల,మేజర్ న్యూస్ :** కాళ్ల మండలం ఎల్ఎన్ పురం గ్రామం మోడీ ప్రాంతంలో అన్నదమ్ముల వరసైన ఇద్దరు యువకుల మధ్య మద్యం మత్తులో తలెత్తిన వివాదం హత్యకు దారి తీసింది. వివరాల్లోకి వెళితే బండి జాన్ యేసు ప్రత్తి కోళ్ళలంక గ్రామానికి చెందిన వ్యక్తి ,చెన్నకేశవ అరవింద్ కోమటిలంక గ్రామానికి చెందిన వ్యక్తి. ఇద్దరూ బంధువులు వరుసకు అన్నదమ్ములు కొంత కాలం క్రితం బొండాడ లంక గ్రామంలో మోడీ ప్రాంతంలో చెరువులుపై పనిచేయటానికి వచ్చారు. ఇక్కడే, కిరణ్ అనే కుర్రవాడు కూడా పనిచేస్తున్నాడు. రాత్రి వీరు ముగ్గురు పనిచేస్తున్న చెరువుపై మద్యం తెచ్చుకున్నారు. తాగిన తర్వాత బంధువులైన జాన్ ఏసు, అరవింద్ గొడవపడ్డారు. అరవింద్ జాన్ ఏసు ప్రేమిస్తున్న ఆమె పై దుర్భాషలు ఆడి ఈ క్రమంలో అరవింద్ ప్రక్కనే ఉన్న వస్తువుతో జాన్ యేసు మీద దాడి చేయడానికి ప్రయత్నించగా వెంటనే జాన్ యేసు అందుబాటులో ఉన్న కత్తితో అరవింద్‌ను పొడిచాడు. పక్కనే ఉన్న కిరణ్ వారించే లోపే ఈ సంఘటన జరిగినట్లుగా తెలుస్తుంది. వెంటనే అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మరణించినట్లు చెప్పారు. దీనిపై తల్లి చెన్నకేశవ. జయమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు ఆకివీడు సి ఐ జగదీశ్, కాళ్ల ఎస్ ఐ శ్రీనివాస్ విచారణ చేస్తున్నారు.

## 14,15,16 తేదీలలో జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, విజయరాయి సెక్షన్ జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న జానంపేట,జగన్నాథ పురం, సింగవరం, మూతనవీడు, గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈనెల 14,15,16 బుధచగురు,శుక్రవారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ సోమవారంతెలిపారు.కనుక వినియోగ దారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.